క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న సీడీపీఓ చంద్రకళ

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డులో పలు అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీఓ చంద్రకళ సూపర్‌వైజర్ స్వరూపతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. సెంటర్‌కు వచ్చే పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని టీచర్లను ఆదేశించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం



మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తుందని ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆస్పత్రిలో జన ఆరోగ్య సమితి (జేఏఎస్) ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక కృషితో అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సౌకర్యాలు మెరుగుపడ్డాయని అన్నారు. అంతకు ముందు 13 అంశాలపై సమావేశంలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనంత రెడ్డి, వైద్యాధికారి రజిత, ఎంఈఓ నర్సింహా రెడ్డి, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు



ఏకగ్రీవ తీర్మానపత్రం అందజేస్తున్న నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని అనంతసాగర్‌లో రెడ్డి సంఘం సభ్యులు మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, సర్పంచ్ విజయ, నాయకులు బాపురెడ్డి, గాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముదిరాజు సంఘం నాయకులు

కొమురవెల్లి(సిద్దిపేట): హైదరాబాద్‌లో ఆదివారం జరిగే ముదిరాజుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు తేలు ఇస్తారి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ముదిరాజు నాయకులతో కలిసి ఆత్మగౌరవ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాధికారం వస్తేనే ముదిరాజుల బతుకులు మారుతాయని అన్నారు. కార్యక్రమంలో మండల ముదిరాజు సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి కిష్టయ్య, తేలు శ్రీనివాస్, సార్ల కిష్టయ్య, సురేష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకంతో ఉపాధి

గజ్వేల్‌రూరల్: చేపల పెంపకంతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని ఆత్మ కమిటీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బెజుగామలో శనివారం రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంగలస్వామితో కలిసి నల్ల చెరువులో లక్ష చేప పిల్లలను వదిలారు. చెరువుల్లో చేపపిల్లలను పెంచడం ద్వారా మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు

గజ్వేల్: గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 3.5 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శనివారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని జగదేవ్‌పూర్ మండలానికి రూ. 1.35 కోట్లు, కొండపాకకు రూ. 60 లక్షలు, మర్కూక్‌కు రూ.70 లక్షలు, గజ్వేల్‌కు రూ. 85 లక్షలు మంజూరైనట్లు స్పష్టం చేశారు. నిధుల మంజూరుకు సహకరించిన మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్‌లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సాహసోపేత నిర్ణయాలతో ముందుకుసాగుతున్నారని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్‌లోని సీఎం మినీ క్యాంపు కార్యాలయ ఆవరణలో మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుకు చెందిన గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపటిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, బీఆర్‌ఎస్ గజ్వేల్ పట్టణ శాఖ అధ్యక్షుడు నవాజ్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి

వర్గల్(గజ్వేల్): మత్స్యకారుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం వర్గల్ మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. మీనాజీపేట చెరువులో చేప పిల్లలను వదిలారు. మీనాజీపేట, గిర్మాపూర్‌లో జీపీ భవనాలను ప్రారంభించారు. అనంతరం బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లతా రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ బాలూయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ బాల్‌రెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, సర్పంచ్‌లు సత్తయ్య, లక్ష్మి, ఎంపీటీసీ జయమ్మ భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'రుతుప్రేమ' వినూత్నమైన ప్రక్రియ



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

సిద్దిపేటజోన్: దక్షిణ భారతదేశంలో వినూత్న రీతిలో సిద్దిపేటలో రుతుప్రేమ ప్రక్రియ చేపట్టినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల అన్నారు. శనివారం విపంచి ఆడిటోరియంలో 3, 4, 22 వార్డుల మహిళలకు రుతుప్రేమపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళ ఆరోగ్యం కోసం మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని 85 గ్రామాలు, మున్సిపల్ పరిధిలోని 43 వార్డుల్లో రుతుప్రేమపై మహిళలను చైతన్యం చేసే ప్రక్రియ నేటితో ముగిసిందని పేర్కొన్నారు. క్లాత్ ప్యాడ్స్ మాత్రమే ఆరోగ్యానికి శ్రేయస్కరం అన్నారు. అనంతరం మహిళలకు క్లాత్ ప్యాడ్స్, కప్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, కౌన్సిలర్లు కొండం కవిత, వంగ రేణుక, అరవింద్, అధికారులు దేవకీదేవి, సరోజన, మాధవి, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట



చర్లఅంకిరెడ్డిపల్లిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

కొండపాక(గజ్వేల్)/చిన్నకోడూరు(సిద్దిపేట): సంస్కృతి, సంప్రదాయాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో శనివారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలవ్యాప్తంగా 16 వేల బతుకమ్మ చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లమారి రవీందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, నాయకులు వంగ శ్రీనివాస్, బాలబ్రహ్మం, భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే చిన్నకోడూరు మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాల్లో సర్పంచ్‌లు స్వర్ణలత, సుభాష్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.

నిరుపేదలకు 'గృహలక్ష్మి' వరం



లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

ములుగు(గజ్వేల్): గృహలక్ష్మి పథకంతో నిరుపేదల సొంతింటి కల సాకారం అవుతుందని ఎంపీపీ లావణ్య అంజన్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ములుగులో గృహలక్ష్మి పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు శనివారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సలీం, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు హరిబాబు, ప్రవీణ్, మండల బీఆర్‌ఎస్ నాయకుడు అర్జున్‌గౌడ్, జుబేరుపాషా, బాల్‌రాజు, నాగేష్, దశరథం, పంచాయతీ కార్యదర్శి శాంతితో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు కేటాయించండి



మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి వినతిపత్రం అందజేస్తున్న లబ్ధిదారులు

గజ్వేల్‌రూరల్: ఇంటి అద్దె కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో లబ్ధిదారులుగా ఎంపికైన తమకు గృహ ప్రవేశాలు చేయించాలని బాధితులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాజమౌళికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌ల కేటాయింపు కోసం లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల గుర్తింపు జరిగి 7 నెలలు గడుస్తుందని, తమకు కేటాయించిన ఇళ్లను, పత్రాలను అందించి గృహప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోగల ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు తెలుగు, కామర్స్ సబ్జెక్టులను గెస్ట్ లెక్చరర్లుగా బోధించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈనెల 11వ తేదీ ఉదయం 11 గంటలకు కళాశాలలో (ఇంటర్వ్యూ) డెమో క్లాసుల ద్వారా ఎంపిక చేస్తారన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్‌తో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

కేసీఆర్ పాలనలో గ్రామాల అభివృద్ధి

చేర్యాల(సిద్దిపేట): సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మండల పరిధిలోని ముస్త్యాల సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో సీసీ రోడ్డు పనులు, ఆరోగ్య ఉపకేంద్ర భవనం, సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కమర్ సుల్తానా, ఉపసర్పంచ్ రవితేజ, వార్డు సభ్యులు, నాయకులు, పీహెచ్‌సీ వైద్యులు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ జెండా ఎగరేద్దాం

తొగుట(దుబ్బాక): దుబ్బాకలో బీఎస్పీ జెండా ఎగరేద్దామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈఆర్ మోహన్ దీమా వ్యక్తం చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో బీఎస్పీ ముఖ్య నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సమస్యలు తీరాలంటే బహుజన రాజ్యం రావాలన్నారు. పేదలకు విద్య వైద్యం ఉచితంగా అందాలంటే బీఎస్పీతోనే సాధ్యమన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఎస్పీ పోటీ చేస్తుందన్నారు. ఈనెల 9న కాన్షీరాం జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పోతారం మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు రాజేష్, సంజీవ్, నర్సింలు, రమేష్, శంకర్, శ్రీరాములు, సుధాకర్ పాల్గొన్నారు.

నిరుపేదల సొంతింటి కల సాకారం

గజ్వేల్‌రూరల్: గృహలక్ష్మి పథకం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తుందని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అహ్మదీపూర్‌లో 122 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చాడ నవీనతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని బెజుగామలో సర్పంచ్ చెల్ల అండాలు సత్యనారాయణ ఆధ్వర్యంలో 61 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను అందజేశారు.

హైదరాబాద్ తరహాలో వీధి దీపాల ఏర్పాటు

● మంత్రి హరీశ్ రావు



వీధి దీపాలను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట జోన్: సుందరీకరణలో సిద్దిపేటను హైదరాబాద్ సరసన నిలిచేలా చేయడమే తన ప్రయత్నాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యా శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం రాత్రి సిద్దిపేట జిల్లా కేంద్రంలో సుడా ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన స్ట్రీట్ లైట్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నలువైపులా డివైడర్ మధ్యలో రింగ్ రోడ్డు పొడవునా బటర్ ఫ్లయ్ లైట్స్, ప్రధాన రహదారి, ఫుట్‌పాత్‌పై హైదరాబాద్ తరహాలో వీధి దీపాలను ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ రోడ్, మెదక్ రోడ్డు, కరీంనగర్ రోడ్ వరకు 770 వీధి దీపాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్స్, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు



హుస్నాబాద్‌లో భిక్షాటన చేస్తున్న ఆశావర్కర్లు



ఆశావర్కర్లకు సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్/సిద్దిపేటజోన్/మిరుదొడ్డి(దుబ్బాక): ఉద్యోగులు, ప్రజలను నమ్మించి మోసం చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. శనివారం దుబ్బాకలో ఆశావర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన మోసాలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇదిలా ఉండగా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేటకు చెందిన గడ్డం జ్యోతిరాజు బీజేపీలో చేరగా ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శశిధర్ డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేటలో దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. మిరుదొడ్డిలో ఆశవర్కర్ల సమ్మెకు సీఐటీయూ జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్ సంఘీభావం తెలిపారు.

ఆశాల సమస్యలు పరిష్కరించండి

హుస్నాబాద్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం పట్టణంలో ఆశావర్కర్లు భిక్షాటన చేపట్టి నిరసన తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 18 వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు తదితరులు ఉన్నారు.

తొగుట(దుబ్బాక): ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశావర్కర్లను చర్చలకు పిలవాలని కోరారు. లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

● గజ్వేల్ ఏసీపీ రమేష్



మైనర్లు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఏసీపీ రమేష్

గజ్వేల్‌రూరల్: మైనర్లకు వాహనాలను ఇస్తే చర్యలు తప్పవని గజ్వేల్ ఏసీపీ రమేష్ పేర్కొన్నారు. పట్టణంలో శనివారం గజ్వేల్ షీటీం ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా శనివారం 11 మంది మైనర్లు డ్రైవింగ్ చేయడంతో పాటు, లైసెన్స్ లేకుండా, ట్రిబుల్ రైడింగ్ చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. మైనర్లతో పాటు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ.. పట్టణంలో ట్రిబుల్ రైడింగ్‌పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని.. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఇన్సూరెన్స్ తదితర పత్రాలు కలిగి ఉండాలన్నారు. 11 మందిపై ఈపెట్టి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో షీటీం ఏఎస్ఐ శ్రీరాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని మరిచిన ఎమ్మెల్యే 'ముత్తిరెడ్డి'

కొమురవెల్లి(సిద్దిపేట): నియోజకవర్గ అభివృద్ధిని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పట్టించుకోవడం లేదని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టికెట్ దక్కలేదని నియోజకవర్గాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగా కృష్ణారెడ్డి, ఉల్లంపల్లి సాయిలు, తాడూరి మల్లేశం, శ్రవణాచారి, ఉల్లంపల్లి నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

'హోంమంత్రి తీరు సరికాదు'

హుస్నాబాద్: హోంమంత్రి మహమూద్ అలీ గన్‌మెన్‌ను కొట్టడం దారుణమని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వ్యక్తిగత రక్షణ కోసం సెక్యూరిటీ కల్పిస్తే ఇలా అవమానపర్చడం ఏమిటని ప్రశ్నించారు. మహమూద్ అలీపై కేసు నమోదు చేసి ప్రభుత్వం భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశాడు. మావేశంలో సంఘ నాయకులు అనంతస్వామి, గాజుల రాంప్రసాద్, రాజేందర్ తదితరులు ఉన్నారు. గన్‌మెన్‌ను అందరి సమక్షంలో కొట్టడం మంత్రి అహంకారానికి నిదర్శనమని స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షుడు పందిల్ల శంకర్ మండిపడ్డారు.

సంక్షిప్త వార్తలు

◆ **కూలీలకు వేతనాలు చెల్లించాలి**

హుస్నాబాద్‌రూరల్: ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ మండల కార్యదర్శి గడిపె మల్లేశ్ అన్నారు. శనివారం పందిల్లలో ఉపాధి హామీ పనులను సందర్శించి కూలీలతో మాట్లాడారు.

◆ **దుబ్బాకలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం**

దుబ్బాక: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాకలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని కౌన్సిలర్లు బాలకృష్ణగౌడ్, కనకయ్య అన్నారు. శనివారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేటలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఉచిత లైసెన్స్‌లు, హెల్మెట్లు పంపిణీ చేశారు.

◆ **సీసీరోడ్డు పనులు ప్రారంభం**

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని అయినాపూర్‌లో జెడ్పీ, ఉపాధిహామీ నిధుల నుంచి రూ. 30 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ చెరుకు రమణారెడ్డి శనివారం ప్రారంభించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

◆ **కవితా పోటీలో ప్రతిభ**

నంగునూరు(సిద్దిపేట): కవితా పోటీలో ప్రతిభ కనబర్చిన నంగునూరుకు చెందిన సాహిత్య వేత్త దేవులపల్లి రమేశ్‌కు శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమాండ ప్రతాప్ ప్రశంసాపత్రం అందజేశారు. అమ్మా, నాన్న, ఓ వృద్ధాశ్రమం అనే అంశంపై ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీలో చక్కని కవితతో ఆకట్టుకున్న రమేశ్‌కు గుర్తింపు లభించింది.

◆ **కొనసాగుతున్న దీక్షలు**

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం 27వ రోజుకు చేరిన సందర్భంగా దీక్షలో టీడీపీ చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాల అధ్యక్షులు బాల్‌నర్సయ్య, రాములుచారి, సత్యనారాయణ, తదితరులు కూర్చొగా జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షుడు ఐలేని మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.

◆ **విద్యార్థులకు అవగాహన**

సిద్దిపేటకమాన్: విద్యార్థులు మానసికంగా ధృడంగా ఉండాలని డాక్టర్ మామిడాల శ్రీనివాస్ సూచించారు. సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మానసిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారం, యోగా వంటివి అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లిల్లీమేరీ, సిబ్బంది పాల్గొన్నారు.

◆ **నియామకం**

మద్దూరు(హుస్నాబాద్): చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ జేఏసీ ప్రచార కార్యదర్శిగా చెటుకూరి కమలాకర్‌ను నియమిస్తూ జేఏసీ కన్వీనర్ డాక్టర్ పరమేశ్వర్ శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మద్దూరు మండల కన్వీనర్‌గా రామడుగు బాలరాజు, మద్దూరు కోకన్వీనర్‌గా ఆలేటి యాదగిరిని, డివిజన్ కమిటీ సభ్యులుగా బాలరాజు, బండి శ్రీనివాస్, కనకచంద్రంను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు.

◆ **9వరకు అడ్మిషన్లు**

మిరుదొడ్డి(దుబ్బాక): జిల్లావ్యాప్తంగా 2023- 24 విద్యా సంవత్సరానికి గానూ ఇంటర్మీడియట్ ఫస్టియర్ ప్రవేశాలు ఈనెల 9తో ముగియనున్నట్లు మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

◆ **పేదల సంక్షేమానికి కృషి**

కొండపాక(గజ్వేల్): పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని సర్పంచ్‌లు మిట్టపల్లి వసంత, కందూరి కనకవ్వ, మల్లమారి రవీందర్‌లు వేర్వేరుగా పేర్కొన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని కోనాయిపల్లి, లకుడారం, ముద్దాపూర్, కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు, బతుకమ్మ చీరలను శనివారం పంపిణీ చేశారు.

◆ **కరపత్రం ఆవిష్కరణ**

సిద్దిపేటకమాన్: హైదరాబాద్‌లో నవంబర్ 23వ తేదీన నిర్వహించ తలపెట్టిన మాదిగల యుద్ధభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ కోర్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కరపత్రాన్ని శనివారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజేందర్, శివరాజు, వెంకటేశ్, రాజేందర్, ఎల్లం, సంజీవ్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

◆ **బంద్‌ను విజయవంతం చేయండి**

మద్దూరు(హుస్నాబాద్): చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈనెల 11న చేపట్టే బంద్‌ను విజయవంతం చేయాలని జేఏసీ కన్వీనర్ ఆగం రెడ్డి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో బంద్ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఆలేటి యాదగిరి, అందె అశోక్, రామడుగు బాలరాజు పాల్గొన్నారు.

◆ **యువకులు క్రీడల్లో రాణించాలి**

నంగునూరు(సిద్దిపేట): యువకులు క్రీడల్లో రాణించి గ్రామానికి పేరు తేవాలని సర్పంచ్‌ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు తిప్పని రమేశ్ అన్నారు. గట్లమల్యాలలో శనివారం గ్రామసభ నిర్వహించి ఈజీఎస్ పనులపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. అనంతరం స్పోర్ట్స్ కిట్లు, మహిళలకు బతుకమ్మ చీరలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షురాలు రేణుక, ఉపసర్పంచ్ ప్రకాష్‌రెడ్డి, రాధ, సుజాత, తిరుమల, లలిత పాల్గొన్నారు.

◆ **ఉత్తమ కండక్టర్‌గా అవార్డు**

గజ్వేల్‌రూరల్: గజ్వేల్- ప్రజ్ఞాపూర్ డిపోలో విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ ఉత్తమ కండక్టర్‌గా అవార్డు అందుకున్నాడు. జోనల్ లెవల్‌లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన శ్రీనివాస్ శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రంతో పాటు సన్మానం పొందారు. జీపీపీ డిపో మేనేజర్ సురేఖ అభినందించారు.

◆ **మోదీ దిష్టిబొమ్మ దహనం**

హుస్నాబాద్: ఐటీ సెల్ అనే సంస్థలో రాహుల్‌గాంధీని రావణుడిగా ఫొటోలు చిత్రీకరించడాన్ని టీపీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి తీవ్రంగా ఖండించారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శివయ్య, హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల పార్టీ అధ్యక్షులు బంక చందు, జంగపల్లి అయిలయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.